ఓం

HELP THE HELPLESS!

# REPORT

OF

# AUDI (ANCIENT) HINDU
## SOCIAL SERVICE LEAGUE

FROM

1922 MARCH TO FEBRUARY 1923

HYDERABAD, DECCAN.

---

ఆది (ప్రాచీన) హిందూ

సాంఘిక సేవా సమితి కార్యనివేదనము

([illegible])

([illegible])

ప్రతులు 500.

మచిలీపట్నం

శ్రీ [illegible] ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

---

1923.

# ప్రథమ ఆది హిందూ సంఘ సంస్కార మహాజనసభ.

దక్షిణ హైద్రాబాదు ప్రేమ థియేటరులో ఈమహాజనసభ, గత సంవత్సరాది (మార్చి, ౨౯,౩౦,౩౧) తేదీలలో బెలగావ్ నివాసులును ఆదిమాంధ్రకుల రత్నములునగు శ్రీ రావుసాహెబు టి. జె. పాపన్నగారి యధ్యక్షతక్రింద మిక్కిలి జయప్రదముగ జరిగినదని పాఠకులకు తెలుపుట కెంతయు సంతసించుచున్నారము. సభాభవనము కేవల ఆదిహిందూ ప్రతినిధులతో, ప్రేక్షకులతో, సివిల్, మిలిటరీ ఉద్యోగియులతో వర్తక వ్యాపారాది స్త్రీ, పురుష, మహాశయులతో క్రిక్కిరిసి, గొప్పయైన పురాతన వైభవ ప్రాముఖ్యత తిరుగ నొకసారి కన్నులకు గట్టినట్లుగ గోచరించినదని, ప్రాచీన హిందూలోకమునకు తెలుపు భాగ్యము కలిగినందుకు ఆ దీనబంధువునకు వందనములు చెల్లించుచున్నారము.

హిందూదేశ వివిధ ప్రాంతములనుండి అనేకులు విజయము చేసియుండిరి. బొంబాయి, పూనా, కరాచి,

అకోల, భూసావల్, అమ్రావతి, నాగపురము, యవత్ మాల్, రాయపూర్, బెల్గావ్, గుడివాడ, రాజమండ్రి, మద్రాసు, మచిలీపట్నం, బెజవాడ మొదలగు ముఖ్యప్రదేశములనుండి ప్రతినిధులువచ్చి ఆదిహిందూ జాతీయోద్యమమునకు యుత్సాహముతో చేయూతనొసగిరి.

సన్మాన సంఘాధ్యక్షులగు శ్రీయుత, మాదిరి ఆదయ్య (Supervisor H. E. H. The Nizam's P. W. D.) గారి అనుమతితో, ఆదిహిందూ సేవాసమితి అధ్యక్షులగు, శ్రీయుత, బి. టి. క్రిష్ణయ్యగారు స్వాగతోపన్యాసము ఆంగ్లేయ భాషలో జదివి వినిపించిరి. మహాజన సభాధ్యక్షులగు శ్రీరావుసాహెబు టి. జె. పాపన్నగారు అధ్యక్షకోపన్యాసము హిందీభాషలో జదివి సభ్యుల నానందపరవశులనుగాజేసిరి. అనంతరము ఈ క్రింద నుదాహరించిన తీర్మానములు అందరు ఏకగ్రీవముగా నంగీకరించిరి. తరువాత కార్యదర్శిగారు ప్రస్తాపించిన "అఖిలభారత ఆదిహిందూ జాతీయోద్యమ సేవానిధి" కొరకు పదియేనువందల రూప్యములు సభ్యులచే వాగ్దానము చేయబడెను. ఇంతియేగాక ఆ సేకులు నిధియభివృద్ధికొరకు ధనము పోగుచేయుటకు ప్రతిజ్ఞ చేసిరి. రాబోవు యుగాదిలో, రాజమండ్రి, లేక అమ్రావతి, లేక హైద్రాబాదులో రెండవ ఆదిహిందూ సంఘసంస్కార మహాజనసభ జరుపుటకు నిశ్చయింపబడి కరతాళధ్వనులతో మొదటి దినచర్యసమాప్తి గావించబడెను.

రెండవ దినచర్య.

యేకకాలమున తొమ్మిదివందల ఆదిహిందూ సోదర సోదరీమణులు కలసి ఆనందనుయుని నిర్మలానందముతో





ఆరాధించి ప్రీతిభోజనము సలిపిరి. ఇరువది అయిదు భజన మండలివారు వచ్చియుండిరి. ఇందులో కబీరుపంథ్, తులసీపంథ్, నానకుపంథ్, రామానుజపంథ్, లింగాయత పంథ్, మొదలగు పంథ్ వారలు విజయముచేసి తమ పవిత్ర భక్తిరసాది భావముగల భజనలతో సనాతన జాతీయోత్సవమునకు తోడ్పడిరి. ఆంధ్రదేశమునుండి దయచేసిన శ్రీయుత కుసుమ వెంకట్రామయ్య, కుసుమ ధర్మన్నగార్లు తాము రచించిన పాటలు స్వయముగపాడి సభ్యులకు నానందమొసగూర్చిరి. మరునాడు ఉదయము బీదలకు అన్నదానమొసగబడెను.

మూడవ దినచర్య.

హిందూదేశములో "సనాతన హిందూజాతీయోద్యమ" ప్రచారము నెట్లు జరుపవలయునో యను సమస్యపై దీర్ఘముగ చర్చింప తదనంతరము సాయంకాలము ఆరు గంటలకు శ్రీ రావుసాహెబు, టి. జె. పాపన్నగారి యధ్యక్షతక్రింద బహిరంగసభ జరుపబడినది. అందులో, సనాతనహిందూ, హిందూ, మహమ్మదీయ, క్రైస్తవ, పార్సీ మొదలగు భారతీయులతో సభాభవనము నలంకరించబడియుండెను. సనాతన హిందూజాతి పూజ్యులగు ఋషుల, మునుల, భక్తుల, పతివ్రతల, శూరుల వీరుల చిత్రపటములను, భారతమాత శోకరూప పటమును, ఆదిహిందూ ఐతిహాసిక "ఆర్యేతర ఐతిహాసిక సాహిత్య ప్రచారకమండలి" వలన వెలువడించిన ప్రతులను ప్రదర్శింపబడెను. ఆపై ఈశ్వర ప్రార్థనలతో సభ ప్రారంభించబడి, అమ్రావతి నివాసులు శ్రీమాన్ ఎచ్. ఏస్. హరిరాం గారివలన గత రెండు దివసముల కార్య

క్రమము నివేదింపబడెను. శ్రీమాన్ రాయబాలముకుంద, బి. యె., (రిటైర్డు హైకోర్టు జడ్జి) ప్రస్తుతము డైరక్టరు లెజిస్లేటివ్ కౌన్సిల్ అసెంబ్లీగారు, "ఆది హిందువుల దుర్దశ" ను గురించి నుపన్యసించుచు, పూర్వమొకప్పుడు ఈ దేశమును పాలించిన ప్రజలును, మనచే గెలుపబడి మన పాలితులుగానుండిన, సనాతన హిందువులను, మతము పేరనో, ఆచారము పేరనో పీడించు కఠిన హిందువులమధ్యనుండి నేను కూడ హిందువుడనని చెప్పుకొనుటకు అవమానతగాను, దుఃఖకరముగానున్నదను మొదలగు వాక్యములు బహు అనుతాపముతో వెల్లడించి సభ్యులను పశ్చాత్తాపులనుగా జేసివైచిరి. శ్రీమాన్ పండిత కేశవరావు వకీలుగారు అస్పృశ్యత నివారణనుగురించి దృఢమైన ప్రమాణములుజూపి, తత్ పాప విమోచనముకొరకు దీనజన సేవావిధాన మవలంబించి దేశమును శాంతియుతముగా జేయుటకు హెచ్చరించిరి.

జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలి గౌరవ కార్యదర్శియైన మహాశయులగు శ్రీమాన్ లాల్జీ మేఘజీగారు పైవిషయములను బలపరచుచు అస్పృశ్యతాదోషము మనలోనుండి పోయినంగాని మనకు ముక్తిలేదనియు, ఇతరులస్వేచ్ఛకు భంగముకలిగించుచు మన స్వేచ్ఛకు పాటుపడుట గొప్పపొరపాటనియు ఈశ్వరేచ్ఛకు విరుద్ధమని గట్టిగా తమ యభిప్రాయమును వెల్లడించిరి. శ్రీమాన్ ఎన్. జి. వెలెంకర్ ఎం. ఎ. ఎల్. ఎల్. బి. గారు విశ్వసౌభ్రాతృత్వమును గురించి చక్కని వ్యాఖ్యానమొనర్చిరి. పండిత రాఘవేంద్రశర్మ వకీలుగారు మహాత్మ గాంధిగారు సనాతన హిందువులయెడ గావించిన మహోపకారము గురించి కృతజ్ఞతాపూర్వక వం



దనము లర్పించుచు, సనాతన హిందువులు, హిందువులు పూర్వము ఆర్య, అనార్య భేదములుతప్ప మరేమిలేనట్లు ఇతిహాసములు తెలుపుచున్నవనియు, అయిన యిప్పటి కాలమున ఇరుపురును, సనాతన ధర్మముపాలించు వారలైనందున, మతధర్మములు మందిరములతో సంబంధించినందున సనాతన హిందువులను మందిరములలో రానిచ్చి హిందూధర్మ హక్కులిచ్చి కవలపిల్లలవలె మెలగుట న్యాయమనియు, పర మతములవారితో నేకీభవించుచున్న, శుభకాలమున స్వమతస్థులవారిని దూర మొనర్చుట మిగుల పాపకరమనియు, ఈ విషయమై యిదివరకే చాలయాలస్యము చేసితిమనియు, యికనైనా జాగుచేయక వారి యున్నతిలోనే మన యున్నతియను తత్వమును గుర్తెరిగి మెలగితిమేని మన అరచేత వైకుంఠము కలదని ఉచ్చస్వరముతో నుందలించిరి. కీర్తిశేషులైన పార్శీమహాశయులగు ఆర్. ఇ. రిపోర్టరు గారును, శ్రీమాన్ టి. ధనకోటివర్మగారును పైయంశములను దృఢపరచుచు చక్కని వ్యాఖ్యానమొనర్చిరి. తదనంతరము ప్రెసిడెంటుగారుతమ యభిప్రాయములు బహు నిపుణతతో సమర్థించిరి. తరుపరి కార్యదర్శి, శ్రీ బ్రిటిషు గవర్నమెంటువారి న్యాయైకఛత్రము క్రిందను దయాస శ్రీ నైజాం సర్కారువారి పాలనయందు సనాతన హిందువులు యభివృద్ధి గాంచుచున్నందులకు ఈ సభవారు వందన శతంబు లర్పించు చున్నారనియూ, అధ్యక్షులవారికి, ఉపన్యాస మహాశయులకు, ప్రేక్షకులకు, సహాయకులకు కృతజ్ఞత వెల్లడించి జయ జయ ధ్వనులతో సభ చాలించబడెను.

## అధ్యక్షోపన్యాసము.

నేడు సోదర సమ్మేళనవిష్టి శుభసమయమునందగుటకు నేనెంతయు నానందించుచున్నాను. మన హిందూదేశీయులు భిన్నభిన్న స్థానములందు తమతమ కార్యములను మనఃపూర్వకముగాను, ధైర్యముగను చేయుచుండిరని నే గర్వపడుచుంటిని. మనుష్యుని మర్యాదయు గౌరవమును వృద్ధిజెందు పనులనొనర్చియే మనుష్యుడు మానవత్వమును సంపాదించును. ఈ ప్రకారము మనుష్యుడు అగ్రస్థానమును పొందగలుగుట సృష్టి నియమ విరుద్ధము గాదు. ఏమన తా మెరిగినదే, ఎవనివృత్తి శ్రేష్ఠమో వాడే శ్రేష్ఠుడు. ఎవనివృత్తి నీచమో వాడే నీచుడు. ఇదియే ప్రథమ పరిషత్తు అగుటచే యింతదనుక అనాథము, అశక్తము అజ్ఞానముగానున్న ఈ సమాజమును సన్మార్గమునకు తెచ్చుట మిక్కిలి యావశ్యకము. వేలకొలది సంవత్సరములకు మనకు న్యాయము కలిగించుటకై దయార్ద్రుడగు పరమేశ్వరుడు హిందూ దేశమున దయాళువును న్యాయప్రియులగు శ్రీ బ్రిటీషు ప్రభుత్వమును దక్షిణమున యిస్లాముధర్మమును పాలించు మహాఘనతవహించిన నిజాము ప్రభుత్వమును స్థాపించెను. వారి రాజచ్ఛత్రము క్రింద నే మన యీ పరిషత్తు జరుగుచున్నది. నిశ్చయముగా మన కిందు ఉన్నతి కలుగకమానదు. సనాతనలేక ఆదిహిందూ పదమున కర్థమేమి. తాము ఉన్నత జాతిగా చెప్పుకొనువారు ఈ పేరున పిలచెదరా? ఈ పేరు ఎందుకు పెట్టబడెను అనికొందరు ప్రశ్నించెదరా? ఈ విచారణ కొరకు పూర్వము శ్రీ భాగ్యరెడ్డివర్మ, మొదలగు నానేక ఇతిహాస పరిశోధక పండిత మహాశయులతో నీవిషయమై



సంప్రదించి వారి యభిప్రాయము గ్రహించితిని. ప్రస్తుతకాలమున యితర సమాజములతో పాటు అస్పృశ్యతను బహిష్కరింపబడిన ఈ ప్రజకూడ పురోభివృద్ధికై మేలుకొనుచున్నదని చెప్పుటకు ఆనందించుచున్నాను. దేశములో మహారుల పరిషత్తును నాగపూరులో బహిష్కృత భారతీయ పరిషత్తును అయివున్నవి. వాటికి సహాయము చేయుట మనకర్తవ్యమై యున్నది. కాని అస్పృశ్యులని బహిష్కృతులని మనవోటిత్తో నుచ్చరించుచు దీనికి లాఘవముగూర్చుట విచారకరమగుమాట.

ఈ అయోగ్యమగు పేరులను రద్దుచేయుటకై ప్రభుత్వమువారి సహాయము కోరుట అవసరమై యున్నది. మఱియు దేవాలయమువద్దను నూతులవద్దను సర్కారుసహాయముచే నడచు పాఠశాలలందును మనకు ప్రవేశము చిక్కుటలేదు. ఇతర సమాజములకు కలుగు సదుపాయములు కలుగుటలేదు. జానప్టు ఆర్ధవక్కచో వ్రాసియున్నాడు యిందువలన మన జీవితము విలువలేనిది అయినది. సమాజములో బహిష్కరించుటచే ఉద్యోగములలోకూడా చాలావెనుక పడితిమి. ఇందుచే ఆర్థికస్థితిలో చాలాహీనముగా నుంటిమి. ఇట్టి శిక్ష అనుభవించుటకు మనమేమి పాపము చేసితిమి. బ్రాహ్మణులును తదితరులును శాస్త్రములు పురాణములు ఆధారము చేసుకొని మనకళ్ళలో దుమ్ముకొట్టుచున్నారు. పురాణములు వ్రాయువారును చెప్పువారును వారే. ఈ ప్రసంగమును మనము ఖండించవలెను. ఏమన మరి ఏ యితర దేశమందును యింతవింతయగు జాతిభేదమును జాతీయవిభాగితకము అస్పృశ్యతయు గనుపడదు. తాము ప్రాచీనచరిత్రను

చూచినచో పూర్వము జాతిభేదముగాని అస్పృశ్యతా విచారణముగాని లేదని తెల్లముకాగలదు. హిందువులకు పురాతన శాస్త్రములగు వేదములో తమకాసంగతి విశదమగును. వేదకాలములో జనులందరూ ఈశ్వరుని ఏకగర్భ సంజాతులుగా నెంచి పరస్పర ప్రేమగల వారగుటచే ఈ జగడము లుండెడివికావు. హిందూమాతకు ప్రథమ పుత్రులమగు మనము మన స్వాభావికములగు హక్కులను పొందుటకును, మహార్, చండాల, పంచమ మొదలగు నీచశబ్దములను పోగొట్టుటకు సంసిద్ధులమయి యుండవలయును. మొదట ప్రతివాడునూ నేను ప్రాచీన హిందువును నా జన్మము మనుష్యయోనియందు బొడముటచే నేను శ్రేష్ఠుడనని నిశ్చయించుకొనవలెను. "వర్ణానాం బ్రాహ్మణస్పతం" ఈసూత్రము బ్రాహ్మణులే పురాణములందే గాక భండారుకారుని ప్రథమ పుస్తకమునందును వ్రాసియుంచిరి. మద్రాసు మైసూరు ప్రాంతములలో కొన్నిచోటుల మన జాతిసోదరులు తమ బిడ్డలకు పిల్లి, కుక్క పేరు లుంచెదరని వింటిని. వీరి హృదయమెంత దుర్బలమైనదో చూడుడు. స్వయముగా తమ యోగ్యతను తగ్గించుకొని తమ్ము నీచులుగా తలచుట, మానుషత్వమును తమ చేతులతో పోగొట్టుకొనుట దీని యర్థమేమి? పంచములకును మాదుగులకును నావిన్నపమిదియే. బ్రిటిషు రాజ్యమునందును ప్రజావాత్సల్యముగల నైజాము రాష్ట్రమందును, అదృష్టముచేత, మన యభ్యున్నతికి లభించిన యవకాశమును చేతులార పోగొట్టుకొని మీముందు లాభములను బోగొట్టుగాక! కర్తవ్య పరాయణాసకు దైవముకూడా సాయపడును. మన మాలోచించు ఈ సంఘోద్ధరణము విషయమై నేను రాష్



లఫ్టెన్. ఎల్. సి. రా. గవయా నందాగవలీ ఎమ్. ఎల్. సీ. లతోగూడా ప్రసంగించి వారిసమ్మతి పుచ్చుకొంటిని. ఈ ఆది (సనాతన) ధర్మము సర్వమాన్యము కాగలదను నమ్మకము నాకు గట్టిగాకలదు. ఇప్పుడు మనకు వేదము భగవద్గీత మొదలగు గ్రంథముల సహాయమున నొక ధర్మగ్రంథము నిర్మింపబడవలెను. మరియు నొకధర్మ గురువును ఆవశ్యకము. ఆయన సజ్జనుడను సన్యాసియు నిస్పృహుడను విద్వాంసుడునై యుండవలెను. సమాజముయొక్క హితము కోరి జాతిభేదమును స్పర్శాస్పర్శ విచారమును తగ్గించువాడుగా నుండవలెను. సోదరులారా! మన యార్థికస్థితి మిక్కిలి న్యూనమగుటచే మన సమాజోద్ధరణమును మీధైర్యముచే పారద్రోలవలెను. నేను ధైర్యశబ్దము నెందుకు ప్రయోగించితినో మీకు విశదమయ్యేయుండును. 'సర్వద్రవ్యేషు విద్యైవద్రవ్యమాహుర నుత్తమం' మనజాతి యౌన్నత్యమునకు రాజమార్గము విద్యయే, ఈప్రపంచములో నెచ్చట నేని నాగరికతయొక్క మూలమును విద్యనే గాంచెదము. గాన పట్టుదలతో మీరు మీబాలికా బాలకులను విద్యగరపింతురుగాక. ఇది లేకపోవుటచేతనే మన కిన్నికష్టములు కలుగుచున్నవి. ప్రాథమికవిద్య సర్వత్ర వ్యాపింపజేయవలయునని ప్రభుత్వమువారి యుద్దేశము. ఇదిగాక సవర్ణ మెంబులలో నున్నత పదవులు పొందుటకై కళాకౌశల్యమునుగూడా సాధింపవలెను. ప్రతి యిలాకాలోను మన సోదరులుండుచోటుల ప్రయత్నించవలెను. ఆంగ్లేయ ప్రభుత్వమువారు కౌన్సిల్ లోకల్ బోర్డు మొదలగు స్థానముల మనలనుంచుటకై ఏర్పాటుచేసిన, యిటులనే నిజాము ప్రభుత్వమువారినికూడా

చేయుటకు ప్రార్థించవలయు. ప్రియసనాతనీయ సోదరులారా! నాచివర ప్రార్థనను విన్నవించి నా యుపన్యాసమును ముగించెద. న్యాయప్రియమును ప్రజావత్సలమునగు, బ్రిటిషు నైజాము ప్రభుత్వముతోడి గొప్పసంబంధము గలిగి యుండుటయే మన కర్తవ్యము. హిందూదేశమున అనేక మతభేదములున్నను మన మేసమాజముయెడలను ద్వేషభావము లేక అందరిని పరమేశ్వరుని పుత్రులుగా భావించి ప్రేమించిన ఈశ్వరుడవశ్యము మనకు మంచిచేయును.

తీర్మానములు.

(1) ఈ సభవారు శ్రీ జార్జి సార్వభౌమునకు మహాఘనత వహించిన శ్రీ నిజాము వారికిని వినయపూర్వకముగా ఆది (సనాతన) హిందూసంఘమువారి రాజభక్తిని నివేదించుచు శ్రీచక్రవర్తిగారిపలనను శ్రీనిజాముగారిపలనను ఈసంఘము యొక్క యభివృద్ధికై చేయబడుచున్న మహత్కార్యములకుగాను సంఘమువారి కృతజ్ఞతను వెల్లడిపరచుచున్నారు.

ఈ సభవారు భారతవర్షమునందలి వివిధభాగములలో సంఘరూపమునను వ్యక్తిరూపమునను ఆది (సనాతన) హిందువుల యున్నతికొరకు చేయుచున్న యత్నములకుగాను వారికి కృతజ్ఞతా వందనము లర్పించుచున్నారు.

(2) శాస్త్రాధారమేదియు లేకుండ ఇప్పటి కాలమున కేవలము వాడుకనుండి పిలుచుచున్న "పంచమ" పదమును ఇకముందు మొత్తముమీద ఆది (సనాతన) హిందువులను పేరున ఈసంఘమువారిని పేర్కొనుటయు భారతవర్షములోని వివిధ ప్రాంతముల ఆదిహిందువులను ఆయాప్రాంతముల పేర్ల



నుబట్టి ఆదిద్రావిడులు, ఆదియాంధ్రులు ఆదికర్ణాటకులు, ఆదిమహారాష్ట్రీయులని పేర్కొనుటయు అవసరమని యీ సభవారు తలంచుచున్నారు.

(3) భారతవర్షములోని ఇతరకులముల వారివలెనే తమకును గౌరవము కావలయునని ఆది (సనాతన) హిందువులు తలచిన పక్షమున వారు తమ బాలబాలికలకు ప్రాపంచికవిద్య పారమార్థిక విద్య వెంటనే నేర్పింపవలయునని యు, బాలికల కధమపక్షమున పెద్ద బాలశిక్షవరకైనను చెప్పింపవలయుననియు యీ సభవారు ధృవపరచుచున్నారు.

(4) పరిశ్రమ సంబంధములగు వృత్తుల ప్రాముఖ్యమును గుర్తించుచు (ఆది సనాతన హిందువులు తమ పిల్లలను వృత్తులలో ప్రవేశపెట్టవలయు ననియు భారతవర్షమునందిప్పుడు చేతిమగ్గములకు తగిన ప్రోత్సాహము కలదుగాన ప్రతియింటను రాట్నము ప్రవేశపెట్టి నూలు సిద్ధము చేయవలయుననియు, ఈసభవారు కోరుచున్నారు.

(5) బాలురయొక్కయు బాలికలయొక్కయు వివాహవయను క్రమముగా 25, మరియు 15, సంవత్సరములవరకు హెచ్చించుట ముఖ్యముగానే ప్రస్తుతము ఎట్టి మినహాయింపులేకుండ బాలబాలికల వివాహము క్రమముగా 20 మరియు 12 సంవత్సరములకు ముందు జరుపగూడదని ఈసభవారు నిర్ధారణ చేయుచున్నారు.

(6) దారిద్ర్యమునుండి తప్పించుకొనుటకై వివాహాదులలో వ్యయములను తగ్గించుకొనుట ఆవశ్యకమని ఈ సభవారు హెచ్చరించుచున్నారు.

(7) ఆధ్యాత్మికాభివృద్ధి కలిగించుకొనుటకై ఆది (సనాతన) హిందువులు ప్రతి గ్రామమునందును భజనమందిరములను ఏర్పరచుకొనవలయునని ఈసభవారు ప్రార్థించుచున్నారు.

(8) ఆది (సనాతన) హిందువులలోని దాసులు జంగములు మొదలగు ఆచార్య జాతుల నైతికస్థితిని బాగుచేయుట అవసరమని ఈసభవారు నిశ్చయించుచున్నారు.

(9) ఆది (సనాతన) హిందువులలోని ప్రతి కుటుంబమువారును దినమున కొక పైసావంతున నిలువయుంచి దానిని (సనాతన) హిందూ యువకుల శిక్షణమునకై వసతి గృహముల కొరకును ఉపయోగించవలయునని ఈసభవారు ఆది హిందూజనులను ప్రార్థించుచున్నారు.

## ధన్యవాదములు.

ఈ సభకు సర్వవిధముల తోడ్పడిన శ్రీమాన్ లాల్జి, మేఘుజీ గారికిని, మా యభివృద్ధి కొరకు నిరంతరము పాటుబడుచున్న శ్రీమాన్ రాయబాలముకుంద B. A. (రిటయర్డు హైకోర్టుజడ్జి) గారికిని శ్రీమాన్ N. G. విలెంకర్ M. A. L. L. B. గారికిని ఆయన సతీతిలకము గు శ్రీమతి వినోద విలెంకరు గారికిని శ్రీమాన్ వామన్ నాయక జమీందారు గారికిని, శ్రీ పండిత కేశవరావు హైకోర్టుజడ్జి గారికిని, శ్రీయుత సూసూరు. రామచంద్రరావు గారికిని, మాడపాటి హనుమంతరావు వకీలు గారికిని, మిస్టర్ S. N. పొలాట్ సాహెబు. గారికిని, శ్రీ A. V. బాలక్రిష్ణ (అకోల) గారికిని సేట్ గణేషమల్లుసింగె జీ గారికిని, మూల్వీమహమ్మద్ శేక్ అహ



మద్ కొత్వాల్ సాహెబు గారికిని, శ్రీ అళ్వార్ పిళ్ళైగారికిని, యింకా అనేక విధములతోడ్పడిన మహాదాతలకు కృతజ్ఞతా పూర్వక వందనములు చెల్లించుచున్నాము.

దీనబంధువు పత్రికాధిపతులగు శ్రీ వేమూరి రాంజీరావు గారికి మా సభవారినుండి వందనములు చెల్లించుచున్నారము.

## చెన్నపురి శాసన సభ.

గవర్నమెంటు రికార్డులు మున్నగు వాటిలో పంచమ, పరయ అను పదములకు బదులు, ఆదిద్రావిడ, ఆది ఆంధ్ర అనుపదము లుపయోగించవలయునని, శ్రీ యం. సి. రాజా గారుపాదించి నందున

## ప్రభుత్వ ప్రకటనములు.

1922 జనవరి 20 వ తేదీని శాసనసభా తీర్మానము ప్రకారము పంచములని పిలుచుటకు తమిళములో ఆదిద్రావిడ అనియు, తెనుగు జిల్లాలలో ఆది ఆంధ్ర అనియూ, ఆ జాతివారిలో వారు కోరిన యెడల పిలువ వలెనని యుత్తరువు జేసెరి.

## TELEGRAMS.

## టెలిగ్రాము.

Audi Hindu Seva Samithi thanks most heartily for resolution 20th January 1922 "Allowing Panchamas being recorded "Audi Dravidians, Audi Andhras".

SECRETARY,

—— ఆదిమాంధ్ర. ——

కులగురువుల, కులనాయకుల, సమావేశము.

ఈ సభ గత (11-జులై-1922) తేదీన ప్రేమ భవనములో జరుపబడినది. వైష్ణవులకు, శైవులకు ప్రత్యేక ప్రీతి భోజనములు గావింపబడిన తరువాత ఈ క్రింద నుదాహరించిన కొన్ని తీర్మానములు గావింపబడినవి.

1. గురువుల కుటుంబములోని వారందరు యాచనా వృత్తి నిమాని ప్రతి వంశమునకు ఒకరు మాత్రమే గురువుగా గణింపబడవలయును.

2. షోడశకర్మలు నియమానుసారముగా జరుపుటకు తరబీతు కావలయును. (దానికిగాను ప్రత్యేకముగ గురుకులము నేర్పరచవలయును.)

3. ప్రతి గ్రామములోను తమతమ ధర్మప్రచారము చేయుటకుగాను, శిష్యుల మంచి చెడ్డలరసి తన్నివారణోపాయములకు తగిన సలహానిచ్చుచు, గురువులే పాటుబడవలయును.

4. గ్రామ పంచాయతీ పద్ధతి ప్రకారము, ప్రతి నూరుగురికి, యొక నాయకుని వంతున యెన్నుకొనబడి, ఒక జాతీయ మహాజనసభ (అంజుమనే ఖ్వామీ విహార్ మొహల్లా) యేర్పాటు గావింపవలయును.



5. సంఘ [illegible] గురించియు [illegible]

సభ పాటుబడవలయును ననుు తీర్మానములు యేకగ్రీవముగా నామోదించబడిన తరువాత ఛాయా పటము తీయబడి సభ చాలించ బడినది.

———

పై తీర్మానములను బలపరచుటకు గాను, ప్రత్యేక గ్రామ సభలు, రెండు, శైవగురువులవి, రెండు వైష్ణవ గురువులవి, గావించ బడినవి.

———

ప్రీతి భోజనములు.

కార్తిక యేకాదశి (30. అక్టోబరు 1922) మంగళవారమున చంద్రిక పురవాసులు, శివాలయములో భజన ప్రార్థనోపాసనలు గావించి, ఉపహారవిందు గావించిరి.

———

ఈదన్నగుట్ట ఆంజనేయ మందిరములో ప్రార్థనోపాసనలు గావించి ప్రీతిభోజనము గావించబడినది.

———

చంద్రికపురములో శివమందిరమున, (శివరాత్రి) ఉపవాస ఏకముగల మహాశయులకు, తదితరమిత్రులకు ప్రీతి భోజనము గా[illegible]చబడినది.

———

## జీర్ణ మందిరోద్ధారణ ప్రయత్నములు.

చెంచల గూడెంలోని ప్రముఖులగు శ్రీ దువ్వల చెన్నకృష్ణయ్య (కంట్రాక్టరు) గారు మరియితర మహాశయుల ప్రయత్నమువలన అచ్చటి శ్రీ "వెంకటేశ్వరాలయము" పై మండపము నిర్మించు ప్రయత్నము త్వరలోనే పూర్తిగానున్నది.

---

నాదర్‌బేగ్ ఛావ్నీ మహాశయులు, అచ్చటి జీర్ణదశలోనున్న "దేవీమందిరము"ను చక్కపరచి భజనమండలి, పాఠశాల నిర్మించుటకు ప్రబలప్రయత్నములు చేయుచున్నారు.

---

నారాయణగూడెం ప్రముఖులగు శ్రీ గోలకొండ దానయ్యగారును, మరి యితర మహాశయులు, అచ్చటి శిథిలమైయున్న "శివాలయము"ను బాగుపరిచి, భజనమండలి, పాఠశాల స్థాపించుటకు యేర్పాట్లు చేయుచున్నారు.

### బలి ప్రతిపద.

### ఆదిహిందూ బాలబాలికా సమ్మేళనము.

ఈసభ అక్టోబరు, ౨౦ శుక్రవారంనాడు రోజున చాదర్‌ఘాట్ వారధి ప్రక్కన, మెమోరియల్ సమీపమున, వసతిగృహ నిర్మాణముకొరకు ఖరీదుగా తీసుకొనబడిన భూమియందు మ. రా. శ్రీ. రాయశాలముకుంద B. A. గారి యాధిపత్యమున ఈక్రింద నుదాహరించినరీతి జరుపబడెను.



బాల బాలికలవలన భజన ప్రార్థనోపాసలు గావింపబడెను. భూమికొరకు దానముగాను, పాఠశాలలు నిర్వహించుటకు నెల చందాలుగాను ప్రతిజ్ఞ చేసిన దాతల నామములును, మరియు జమాఖర్చులును, కార్యదర్శివలన చదివి వినిపించ బడెను. ఆపై శ్రీ లాల్జీ మేఘుజీగారు "ఆదిహిందువుల సహనము"ను గురించి శ్లాఘించిరి. కడపట అధ్యక్షులు తమ యుత్సాహకర ప్రేమమయ వ్యాఖ్యానమొనరించి 550 రూ॥ దానముగాను, ప్రతి నెలకు ౧౦ రూ॥ చందా నిచ్చుటకు అభయదాన మొసగిరి. బాలబాలికలకు మిఠాయి కొరకు, శ్రీవారు ౫ రూ॥ లును, పండిత, స. జానకిరామయ్యగారు ౧ రూ॥ దానమొసగిరి. సభకు విచ్చేసిన శ్రీ N. G. వెలెంకరుగారు, పండిత మాదపాటి హనుమంతరావు వకీలుగారు, శ్రీమాన్ వడ్లకొండ నరసింహారావుగారు, శ్రీ శేకుమాల్ రంగారావు వకీలుగారు, సేట్. P. గణేషమల్ సింగివిగారు, శ్రీ H. S. శివరామయ్యగారు, శ్రీ B. T. క్రిష్ణయ్యగారు మొదలగు ప్రముఖులకు కార్యదర్శి, అభివందనము లర్పించి, జయ జయధ్వనులతో సభ చాలించ బడెను.

### భజన మందిరములు.

ఇదివరకు నున్నవిగాక, యేడు భజన మండలులు నూతనముగ స్థాపించ బడినవి.

---

## పాఠశాలలు.

అ. ౧౯౨౨ సం॥ డిశెంబరు మొదటి తేదీన రసిడెన్సి మిమోరియల్ సమీపమున వసతి గృహ భూమిప్రక్కన శ్రీ దువ్వల చెన్నక్రిష్ణయ్యాగారి భవనమున ఆదిమాంధ్ర పాఠశాల 30 బాలురతో ప్రారంభించ బడినది.

---

ఆ. లింగపల్లిలో 20 మంది బాలికలతో నొక పాఠశాల ప్రారంభించ బడినది.

---

ఇ. నారాయణగూడెంలో 20 మంది బాలురతో నొక పాఠశాల స్థాపించడమైనది.

---

ఈ. బొల్లారంలో శ్రీ చిత్తారయ్యాగారు, శ్రీ భాష్యం గంగయ్యాగారి వలన 65 మంది బాల బాలికలతో నొక పాఠశాల. శ్రీ గంగయ్యాగారి గృహమున స్థాపించబడినది.

సూచన:— బొల్లారం పాఠశాలలోని బాలురందరు శుద్ధ శాకాహారులు

భజన మందిరయిలు మొదలయినవి బెట్టనలెను.

### SCHOLARSHIP.

### విద్యార్థి వేతనము.

ఉ. మనియార్ పట్టి బస్తిలో గత ఫిబ్రవరి 1923 తేదినుండి 8 మంది బాలురతో ఒక రాత్రి పాఠశాల ప్రారంభించ బడినది.



## మునగాల మహారాజాగారి సుస్వాగతము.

౧౯౨౨ డిసంబరు 26 వ తేది మంగళవారము రోజున మ. రా. శ్రీ. రాజారాయని వెంకట రంగారావు బహదూర్ (జమీందారు మునగాల) గారు విజయము చేసి పాఠశాలను అతికరుణతో దర్శించి తమ మృదుమధురవాణిని ఈతీరున వెల్లడించిరి.

ఉపస్థితి మహాశయులారా ? దేశము ఒక అంగముతో బోల్చి యా యంగమున ఒక్కభాగము నొప్పిగానున్న సర్వశరీరము నెట్లు దుర్బలముగాంచునో ఆతీరున హిందూ సాంప్రదాయములో మిమ్ము లణచిపెట్టి మానవహక్కుల నివ్వక సర్వకష్టముల పాలుచేయుటవలననే హిందూశరీరము దుర్బలత గాంచినది. కావున మీ ఏడుకోట్ల ప్రజలు యిది వరకు చూపిన అఖండ "సహనము" ను వదలక పట్టుదలతో స్వయంకృషి సలుపుచు తమ యభివృద్ధి తమ చేతులలోనే గలదని విశ్వసించి పాటుబడుచు హిందూసాంఘి కాటంకములను తొలగించుటకు అందరితో సహాయ మపేక్షించుచు, దైవభక్తి, రాజభక్తి, దేశభక్తిని గలిగి మెలగుదురేని అరచేత నైకుంతమును గాంచగలుగుదురు.

ఇట్టి శుభసమయమున శ్రీమాన్ రాయబాలముకుంద (రిటయర్డ్ హైకోర్టుజడ్జి) గారును, సేటు లాల్జి మేఘజి గారును, భాగ్యరెడ్డి వర్మగారును, మొదలగు మహాశయులు ఈ పవిత్రయుద్యమము ప్రారంభించి <u>2058 రూపాయలు</u> నిచ్చి, భూమిని సంపాదించిరి. ముందుకు 4000 రూ॥ మూలధనమును, 14000 రూ॥ ఖర్చుచేసి వసతిగృహ భవ

నము నిర్మించుటకు దేశీయుల సహాయము కోరుచున్నారు. కావున యిట్టి యుత్కృష్టకార్యములో నేను రెండువందల రూపాయలు సమర్పించుచున్నాడను అని ముగించి తమ కరకమలముతో, పాఠశాల భావికోన్నతికొరకు తమ యభిప్రాయమును ఈవిధమున లిఖించిరి.

నేనీదిన మువయమున ఆదిమాంధ్ర బాలబాలికా పాఠశాలను దర్శించితిని ఇది స్థాపించి కొద్దిదినములే అయినను బహు అభివృద్ధిలోనున్నది. దాని విషయమై భాగ్యరెడ్డి వర్మగారు బహు కష్టపడి వృద్ధిలోకి దెచ్చుచున్నారు. స్థానిక మహాజనులందరు దీనియం దభిమానముంచి తగు సహాయముచేయ ప్రార్థితులు. భగవంతు డీవిద్యాలయమును దినదినాభివృద్ధిలోకి తెచ్చునుగాత.

నా॥ వెం॥ రంగారావు.

26-12-22.

తదనంతరము కార్యదర్శి, మహారాజాగారు ఆంధ్రదేశమునకు చేయుచున్న మహోపకారములు వెల్లడించి, పుష్పమాలలర్పించి, విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టి జయ జయ ధ్వనులతో కార్యము సమాప్తి గావించబడెను. అపై శ్రీ రాజాగారును, శ్రీ కృష్ణ బ్యారిస్టరుగారును, సేటు లాల్జి మేఘజిగారును వసతిగృహభూమిని దర్శించి మిగుల సంతసించిరి.

---



## ఆదిహాంధ్ర సేవాసమితి.

(1) గత సంవత్సరాదిలో జరిగిన మహాజనసభ కార్యనిర్వాహకత్వములో, 30 మంది స్వయంసేవకులు, నిద్రాహారములు లక్ష్యమునందుంచక, నిరంతరము రాత్రింపగలు జాతి సేవలో మగ్నులై తమ కర్తవ్యమును, పూజ్యభావముతో నెరవేర్చిరి.

---

(2) 1922 జులై 18 వ తేదిన సికింద్రాబాదు మహాకాళి, పూజలలో జరుగు ఘోరమైన పశుబలులు నాపుటకై ప్రయత్నించు శ్రీజీవరక్షాజ్ఞాన ప్రచారకమండలివారికి పోడ్పడుటకై 24 మంది స్వయంసేవకులు, రెండురోజులు, శ్రీ మాదరి ఆదయ్యగారి సహాయమువలన శ్రీ వెంకటేశ్వరాలయములో బస నేర్పరుచుకొని తమ కర్తవ్యమును పూర్తిజేసిరి.

---

Exhibition at Alwal

(3) జనవరి 30 వ తేదిన అల్వాల్ జాతర, దేశీయవస్తు ప్రదర్శనములో సహాయము చేయుటకుగాను 30 మంది స్వయంసేవకులు నాలుగురోజులు యచ్చటనే బస నేర్పరచుకొని, ప్రతిదినము ఉదయమున నగరకీర్తనములు గావించుచు, చాలా రాత్రివరకు సర్వవిధములైన పనులను చేయుటలో నేకీభవించి, భక్తిశ్రద్ధలతో తమ కర్తవ్యమును పూర్తి గావించినందున కడపటిరోజు, రాజారాజాయన్ మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహదూర్ "యమినస్సల్తనత్" G.C.S.I. గారు, స్వయంసేవకుల గౌరవార్థమై, సమితి నాయకునికి వెండి పతకముతో సన్మానించిరి.

సూచన :—

ఈ సేవాసమితివారు ఇన్ఫులెంజా, ప్లేగులో పనిజేసినందున మహా ఘనతవహించిన శ్రీ నైజాం ప్రభువుగారి అనుమతితో శ్రీ ఆలీఇమాంగారివలన యోగ్యతా పత్రములును, శ్రీ జీవరక్షాజ్ఞాన ప్రచారక మండలివారిచే తోడ్పడినందున ఒక సువర్ణ పతకము అయిను, వెండిపతకములును, కలకత్తా జైనోత్సవ సందర్భములో తోడ్పడినందున గౌరవ సూచక యొకపట్టాయును, హైద్రాబాదు సామాజిక పరిషత్తులోను, బ్రాహ్మసమాజపు వార్షికోత్సవములలోను, ఆర్య సమాజపు వార్షికోత్సవములలోను కార్యనిర్వాహక మండలి వారి యాజ్ఞానుకూలముగ సేవ జేసినందున వారి మన్ననలకు పాత్రులైరని తెలుపుటకు సంతసించుచున్నారము.

## హిందూ ధర్మ సమ్మేళనములు.

## " హోళీమేళా "

హైద్రాబాదు హిందూ మహాజనులతో (2-3-23) తేదిన గావించబడిన ఈ సమ్మేళనములో "ఆదిమాంధ్ర" సేవాసమితి స్వయంసేవకులును, మరియు పది గ్రామముల భజనమండలిలు, కీర్తన సంఘములు, భ్యాండు, క్యాన్సర్ట్ వాయిద్యములతో విజయము చేసి "హిందూధర్మము" యందు తమకున్న గాఢమైన నమ్మకమును వెల్లడించి సభ్యుల కమితానంద మొనగూర్చిరి.

సభాధిపత్యము వహించిన శ్రీ న్యాయమూర్తి కేశవరావు గారు మండలుల ప్రతినాయకునికి పుష్పహారము, మిఠాయి



మరియు మండలిచిహ్నమగు జాతీయ పతాకముతో సన్మానించిరి.

## ఆదిమాంధ్ర యూనానిగృహ వైద్యశాల.

ఈ వైద్యశాల ఇసామియ బజారు శ్రీదువ్వల చెన్నక్రిష్ణయ్య కంట్రాక్టరుగారు భవనములో ఆదిమాంధ్రకుల భూషణులగు శ్రీ గజపతి రంగారావు "సనదియాఫ్తశరీఫ్ ఖాని" గారు చాలా తక్కువఖర్చులతో రోగులను పరామర్శించుచు స్వజాతీయుల సేవ జేయుచున్నారు. వీరు యదివరకు (౧౧౩) మంది రోగులను వారి యింట్లకడకువెళ్ళి ఔషధసేవ యొనర్చి బీదల ఆరోగ్యము కాపాడిరని తెలుపుటకు ఆనందించుచున్నాము.

## జయంతులు.

శ్రీ బుద్ధజయంతి — ఇసామియా బజారులో.
శ్రీ నందజయంతి — బొగ్గులకుంటలో.
శ్రీ తిరుప్పణాళ్వారుజయంతి — చెంచలగూడెంలో.
శ్రీ చోకామేళజయంతి — లింగంపల్లిలో జరుపబడినవి.

## గణపతి యుత్సవములు.

హైద్రాబాదు అంబరుపేట్, జేంబాగ్, వివిధప్రాంతములలో గజానన యుత్సవ "మేలా"లు జరుపబడినవి. ఇవిగాక అనేక చోటుల కుటుంబ ప్రార్థనోపాసనములు సత్యనారాయణకథలు ఉపన్యాసములు గావించబడినవి.

సేవాసమితి కార్యదర్శి భాగ్యరెడ్డివర్మ, ఇతరప్రాంతము లలో జరిగిన కాన్ఫరెన్సులకు అధ్యక్షులుగాను ఉపన్యాసకులుగాను ఆహ్వానించబడిన విధానము :—

| | | |
|---|---|---|
| 1. బెజవాడ కాన్ఫరెన్సు | | |
| 2. మచిలీపట్నం కాన్ఫరెన్సు | అధ్యక్షులు. | |
| 3. ఏలూరు కాన్ఫరెన్సు | | |
| 4. భీమవరం కాన్ఫరెన్సు | | |
| 1. అమ్రావతి కాన్ఫరెన్సు | | |
| 2. బెల్గావ్ కాన్ఫరెన్సు | ఉపన్యాసకులు. | |
| 3. నాగపురము కాన్ఫరెన్సు | | |

ఉ ప న్యా సా వ ళి.

(1917 నుండి 1922 వరకు)

| | |
|---|---|
| సామాన్యసభలలో | 492 ఉపన్యాసములు. |
| అసాధారణసభలలో | 207 ఉపన్యాసములు. |

పు రో హి త త్వ ము.

ప్రథమ "ఆదిహిందూ సంఘసంస్కార మహాజనసభా"ధి పత్యము వహించిన బెలగావ్ నివాసులగు రావుసాహెబు టి. జె. పాపన్నగారి పుత్రికను, నిజాంకాలేజి విద్యార్థియగు శ్రీమాన్, ప్రతాపలక్ష్మినారాయణగారికి నిచ్చి, బెలగావ్ లో గత (13-12-22) తేదిన మహావైభవముతో వివాహము జరుపబడినది. గొప్పగొప్ప యూరపియను అధికారులును, మహమ్మదీయు, లింగాయత్, మహారాష్ట్రీయులు, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర మహాజనులతో మండపము క్రిక్కిరిసియుండెను. తదనంతరము, ఉపహారవిందు గావింపబడెను. అందులో! అందరును కలసిమెలసి విందారగించిరి.

భాగ్యరెడ్డివర్మ పురోహితత్వము వహించి "సనాతన హిందూ సంస్కారవిధి" ప్రకారముగ జరిపి తమకు నొసంగబడిన దక్షిణలు "ఆదిహిందూ సాంఘిక సేవాసమితి" కర్పించిరి."

సమాళ్వాసక సభలు.

ఇంగ్లాండు దేశమున కేతెంచి డబల్ F. R. C. S. పరీక్షలో నుత్తీర్ణులై స్వదేశమునకు రానున్న సమయమున దైవయోగమువలన అకస్మాత్తుగ కపాలజ్వరము సంభవించి స్వర్గస్థులైన డాక్టరు శ్రీ మాదిరి కేశవులుగారి అకాలమరణము వలన ఆదినాంధ్ర లోకమునకు కలిగిన సంతాపము వెలిబుచ్చుటకుగాను శోకసూచన సభ గావించి వారి ఆత్మశాంతి కొరకును, డాక్టరుగారి పితృలగు శ్రీ మాదిరి ఆదయ్యగారు, వారి పరివారమునకు ఓదార్పు కొరకును ప్రార్థనలు గావించబడినవి.

---

ఆది హిందూ మహా జన సభకు విజయము చేసిన ప్రతినిధుల ఆహార విహారములను విచారించుచు కావలసిన యోగ్య సలహాలు నిచ్చుచు, సహాయము నొసగిన ఒక ఆదిమాంధ్ర బాలికను ప్రేమతో పెంచుకొనిన, శ్రీ లాల్జి మేఘజిగారి ధర్మపత్ని యగు శ్రీమతి మీరాబాయిగారి అకాల మృత్యువు

సంపర్భములో ఆమెయొక్క ఆత్మ శాంతి కొరకు, కుటుంబము వారి ఓదార్పు కొరకు సమావేశానికి సభ గావించబడినది.

---

హిందూ దేశములోని ఏడు కోట్ల దీనజనుల ఆర్తనాదములు విని విని సహించక తమ జీవితము దీన జనోద్ధారణకొరకర్పించి కంకణము ధరించి తత్ప్రయత్నములో, స్వార్ధపరాయణ దురంధరులను కాశ్మీర దేశపు అజ్ఞాన రాజపుత్రుల మోసములో జిక్కుబడి లాఠీదెబ్బల వలన, తమ మాతృభూమి ఋణము తీర్చుకొనెనో యనువట్లు మరణశయ్యపై నొరగి ప్రాణదానముచేసి, దేశీయులకు మార్గదర్శకుడైన శ్రీ రామచంద్ర వీరపురుషుని స్మరణజేయుచు, ఆపవిత్ర ఆత్మ శాంతి కొరకు, ఇతర సమాజములతో బాటు ప్రార్థనలు సల్పి, ఏడుకోట్ల దీన ఆదిహిందువుల కొరకు ఇరువదిరెండుకోట్ల హిందూ జన సంఘములోనుండి బలియైన ప్రథమ ధీరుడితడే యని హెచ్చరించుచు, వారి కుటుంబమునకు కృతజ్ఞతయు, సహానుభూతియు, వెల్బుచ్చిరి.

---

## గ్రామ సభలు.

సైదబాదులో (౧), బేగంబజారులో (౧), ముల్తానిపురంలో (౧), ధూల్‌పేటలో (౧), ఉప్పరిధూల్‌పేటలో (౧), ఖైరతాబాదులో (౧), నారాయణగూడెంలో (౧), రాయ్‌కోటలో (౧), చింతలబస్తిలో (౧), లింగపల్లిలో (౧), కుద్బిగూడెంలో (౧), జమ్మల్లబస్తిలో (౧), స్వామిథియేటరులో (౧), అన్వారంలో (౧), మూసరాంబాగ్ టగలబస్తిలో (౧), మల్కపేటలో (౧), చెంచలగూడెంలో (౧), జంగంమెట్టులో (౧), గోశకట్టులో (౧), నాంపల్లిలో (౧), కట్టెలమండిలో (౨), గోషామహల్‌లో (౨), నాదల్ బేగ్ ఛావునిలో (౨), గోలకొండలో (౧), సికెన్ ఇన్ఫంటరిలో (౧).



---

## వార్షికోత్సవములు. Anniversary

చంద్రికపుష్పం (పాతవారధి) లో (౫) సామాన్య సభలు (౧) అసాధారణ సభ జరుపబడి, గత ౧౮ ఫిబ్రవరి బుధవారము రోజున శ్రీ N. G. వెలెంకరు M. A. L. L. B. గారి అధ్యక్షతలో గ్రామ సభ వార్షిక యుత్సవము జరుపబడినది.

ప్రథమ భజన ప్రార్థనోపాసనములు బాలురచే గావింపబడిన తదుపరి బాలభటుల (SCOUTS) వ్యాయామ వినోదములు (డ్రిల్లు) ఫ్లూటు బ్యాండు వాయిద్యములో ప్రదర్శింపబడెను. ఆపై కబీరుపంథ్ భజన మండలివారు శ్రీ హరిశ్చంద్రుని జీవిత చరిత్రమును భజన రూపముగా పాడి సభ్యులనానందపరవశులనుగా జేసిరి. పిమ్మట శ్రీ రాఘవేంద్రశర్మ వకీలుగారు "అస్పృశ్యతను" గురించి, శ్రీ మా॥ హనుమంతరావు వకీలుగారు "ఆదిమాంధ్రుల సత్యసంధత్వమును సహనమును" గురించి, శ్రీ వామనన్నాయక్ జాగీర్దారుగారు "హిందువులు, ఆదిహిందువులను పెట్టిన పలువిధ కష్టములను సహించుచు, తమ పవిత్ర హిందూమతము యందున్న దృఢ విశ్వాసమును ప్రశంసించుచు, హిందువుల పక్షమున ఆది

హిందువుల క్షమాపణ కోరుచున్నాడనను మొదలగు విషయములను గురించి, శ్రీ రాయ బాలముకుంద B. A. గారు, జాతి భేదముల ఖండనగురించి, మౌల్వీమహమ్మదుహాఫీస్అబ్దులలి వకీలుగారు ఈశ్వరపితృత్వము మానవభ్రాతృత్వమునుగురించి, వ్యాఖ్యానము లొనరించుచు, ఆదిమాంధ్రులయెడల అందరు సహానుభూతిని వెల్లడించిరి. తదనంతరము అధ్యక్షులవారు ఆదిహిందువులు, హిందువులయెడ గావించిన మహోపకారములు వివరించుచు, గనులలోనుండి రత్నములు బయలువెడలు రీతిన వీరిలోనుండి అనేక ఋషులు, మునులు, శూరులు, వీరులు వెడలి హిందూ సంఘమునకేగాక, మహమ్మదీయులకును, క్రిస్తవులకునుగావించిన మేళ్లు అనంతమను భావగర్భిత విషయములు యుత్సాహముతో వెల్లడించిరి. అపై భాగ్యరెడ్డి వర్మగారు శ్రీ బ్రిటిషు నైజాం ప్రభువులకు వందనము లర్పించుచు అధ్యక్షులకు, ఉపన్యాసకులకు, ప్రేక్షకులకు, చంద్రిక పురవాసుల తరపున కృతజ్ఞత వెల్లడించి ఈ సభ గావించడములో ప్రయత్నించిన ముఖ్యులగు శ్రీ మర్రి శంకరయ్య మహాజనగారిని, శ్రీ బత్తుల బాబయ్య సార్జెంటు మేజరు గారిని, శ్రీ పాదువు మైసయ్య మొదలగు మహాశయులను, వచ్చిన పెద్దలతో పరిచయము గావించిన తరువాత జయజయ ధ్వనులతో సభ సమాప్తి గావించబడెను.

---

## దేవదాసీల బహిష్కార సభలు.

తోపుల బట్టిలో సామాన్య సభలు అసాధారణసభలు జరుపబడి, వివిధ గ్రామముల (౧౫) కులనాయకులను రప్పించి, బస్తీ వారి సమ్మతుల ననుసరించి ఈ దిగువ నుదాహరించిన తీర్మానములు దృఢపరచబడినవి.



(౧) దేవదాసీలను (జోగు, పార్వతి, దాసు) లను చేయకూడదు.

(౨) ఇదివరకు చేయబడిన వారు అన్యజాతీయులతో సంబంధ బాంధవ్యములు చేర్పరచుకొన కూడదు.

(3) అట్లొనర్చుకొనిన వారిని శుభాశుభకార్యముల యందు రానియ్యకూడదు.

(౪) రానిచ్చిన వారిని కులమునుండి బహిష్కరించవలయును.

అను నాలుగు విషయములపై చర్చించి తీర్మానములు గావించబడి, (౧౨) సద్గృహస్థులు, (౧౫) కులనాయకులు, యింకా యితర కులబాంధవులు, సమ్మతి సంతకములు చేయబడి ప్రస్తుతి బస్తీలో నాటికి (౨౧) మంది రాజీపడిన వెంటనే ఈ పై తీర్మానములు బలపరచ బడవలయునని ఏకగ్రీవముగా నంగీకరింప బడినది.

తోపులబట్టి,
జనవరి,
1923.

ఇట్లు కులనాయకుడు,
గునుకుంట్ల బాలక్రిష్ణయ్య.

---

## కార్య సాధకులు.

౧. పెరుమాళ్ల అచ్చయ్యగారు.
౨. గునుకుంట్ల మైసయ్యగారు.

౩. తోటగిరి బాలకృష్ణయ్యగారు.

౪. రెడ్డి హనుమేష్టయ్యగారు.

(౫. అగ్గి నరసింహులుగారు.) ( )

౬. బత్తుల రాజలింగంగారు.

## దేవదాసీల కుట్రలు.

## నాయకుల విజయము.

తోప్పెలబట్టి దేవదాసీలు కొందరు పోలీసు అమీను గారివద్ద మొరపెట్టుకొనినందున నాయకులకు కొన్ని యిబ్బందులు తటస్థించినవి. తరువాత పంచు తీర్మానమును మహాజనులు సర్కారువారికి పంపుకొనినందున విచారణచేసి గవర్నమెంటు అప్పటి పరికారమ్లు అమీనుగారు నాయకులను పిలువనంపి పునర్విచారణచేసి తమ తమ జాతివిధానమున్న నులో మేము యేమాత్రము లోపము కలుగజేసుకొనమనియు, ఇట్టి పనులలో మేము స్వయముగ సహాయము చేయుటకు సిద్ధముగా నున్నామనియు, తెలుపగా అప్పుడే కొందరు దేవదాసీలు తమ అక్కల జీవితమును మార్చుకొనుటకు సంస్కరములు చేసి, నాయకుల శరణ జొచ్చిరి.

## మహాజనులు.

### మోర్ మొహల్లా.

౧. హైదరాబాదులోని 58 మంది కులజనులు తమ సంతకముల ద్వారా శ్రీ సోడె వెంకయ్య గారిని యెన్నుకొనిరి.



౨. నాదర్ గుల్ నాపురములోని 71 మంది కులజనులు తమ సంతకములద్వారా శ్రీ గిద్దకుల పరాంకుశంగారిని యెన్నుకొనిరి.

కులనాయకుడు:— శ్రీ పోతరాజు నాగన్నగారు.

౩. చెంచలగూడెంలోని 38 మంది కులజనులు తమ సంతకముల ద్వారా శ్రీ దువ్వల చెన్నకృష్ణయ్యగారిని యెన్నుకొనిరి.

కులనాయకి:— శ్రీ లక్ష్మీ దేవమ్మగారు.

౪. చంద్రికపురంలోని 100 మంది కులజనులు తమ సంతకముల ద్వారా శ్రీ సుబ్రి శంకరయ్యగారిని యెన్నుకొనిరి.

కులనాయకులు:— శ్రీ కర్నె లక్ష్మమ్మగారు.
శ్రీ గొల్ల లక్ష్మమ్మగారు.
శ్రీ కర్నె లోకమ్మగారు.

౫. ఉప్పరిగూడ్ పేట (15), చౌరాయి (4), ధన్వంతరాయి (7), ముల్లానిపురము (9), మొత్తం 35 మంది కులజనులు తమ సంతకములద్వారా శ్రీ మాటూరు రామయ్యగారి యెన్నుకొనిరి.

కులనాయకులు:— శ్రీ వేముల ధరమయ్యాగారు.
శ్రీ ముప్పాపి సంగయ్యాగారు.
శ్రీ కోరె రాజన్నగారు.
శ్రీ పిట్టల బాలన్నగారు.

---

౬. గోలకొండలోని 38 మంది కులజనులు తమ సంతకముల ద్వారా శ్రీ మల్లె రంగయ్యాగారి నెన్నుకొనిరి.

కులనాయకుడు:— శ్రీ ముద్దాటె దానయ్యాగారు.

---

౭. ఖైరతాబాదు సోమాజిగూడెంలోని 100 మంది కులజనులు తమ సంతకముల ద్వారా శ్రీ వేముల నరసయ్యగారి నెన్నుకొనిరి.

కులనాయకుడు:— శ్రీ వేముల బాలయ్యాగారు.

---

౮. నారాయణగూడెంలోని 103 మంది కులజనులు తమ సంతకములద్వారా శ్రీ గోలకొండ దానయ్యాగారి నెన్నుకొనిరి.

కులనాయకులు:— శ్రీ గొల్లపల్లి రాజమల్లయ్యాగారు.
శ్రీ పిల్లి వీరన్నగారు.

---

౯. రాయకోట్ చీతబండలోని 18 మంది కులజనులు తమ సంతకముల ద్వారా శ్రీ బండి రాజలింగంగారి నెన్నుకొనిరి.

కులనాయకుడు:— శ్రీ ఆకుల లక్ష్మయ్యాగారు.

---



౧౦. లింగంపల్లి (99) చింతలబస్తిలోని (7) 106 మంది కులజనులు తమ సంతకముల ద్వారా శ్రీ నాకల రాజలింగంగారి నెన్నుకొనిరి.

కులనాయకులు:— శ్రీ దుబాసి ఈశయ్యాగారు.
శ్రీ గొట్టె మాలయ్యాగారు.

---

౧౧. కుద్బిగూడెం (65) కాచిగూడెం (13) జమ్మల్లబస్తిలోని (25) 103 మంది కులజనులు తమ సంతకముల ద్వారా శ్రీ మోర రంగయ్యాగారి నెన్నుకొనిరి.

కులనాయకులు:— శ్రీ అమ్ముల రంగయ్యాగారు.
శ్రీ మడిగె రాజమ్మగారు.

---

౧౨. నాంపల్లిలోని 120 మంది కులజనులు తమ సంతకములద్వారా శ్రీ జక్కుల రామయ్యాగారి నెన్నుకొనిరి.

కులనాయకుడు:— శ్రీ ఉడుగుల రామస్వామిగారు.

---

౧౩. చాదర్ ఘాట్ లోని 35 మంది, కులజనులు తమ సంతకములద్వారా శ్రీ కొమ్మ తుల్జారాంగారి నెన్నుకొనిరి.

కులనాయకుడు :— శ్రీ బొంతపల్లి నాగయ్యాగారు.

---

| నామములు. | దానము. | వసూలు. |
|---|---|---|
| 10. M. ఆదయ్యగారు ... ... ... ... | 100 | 100 |
| 11. G. నాగేషం సుబేదార్ గారు ... ... ... | 100 | |
| 12. డాక్టరు. M. C. మల్లయ్యగారు (రాయపూరు)... ... | 50 | 50 |
| 13. జట్టి నగసింగ్ శెట్టి సుబేదార్ గారు ... ... ... | 50 | |
| 14. జట్టి రామయ్య సార్జెంటుగారు ... ... ... | 50 | |
| 15. సోడె పెంటయ్యగారు (కంట్రాక్టరు) ... ... | 50 | |
| 16. గురుకుల మలేషరావుగారు ... ... ... | 40 | |
| 17. చెలిమెల రాజన్నగారు ... ... ... ... | 38 | |
| 18. కనుకల రామస్వామిగారు ... ... ... | 35 | |
| 19. కంటపు రాజన్నగారు ... ... ... ... | 30 | |
| 20. నూకల రాజలింగంగారు (ప్రతియేడాదికి) ... ... | 24 | |
| 21. డాక్టరు, M. రాజన్నగారు ... ... ... | 25 | |
| 22. పోకల రాజలింగంగారు ... ... ... | 25 | |
| 23. H. S. శివరాంగారు ... ... ... | 25 | 25 |
| 24. గిరుకు పరాంకుశంగారు (కంట్రాక్టరు) ... ... | 25 | |
| 25. C. శ్రీ క్రిష్ణగారు (బ్యారిస్టర్-ఆట్-లా) ... ... | 25 | |
| 26. T. రంగారావు వకీలుగారు ... ... ... | 25 | |
| 27. M. రామయ్యగారు ... ... ... ... | 20 | |
| 28. S. రాజగోపాల్ గారు (ఇంగోలి) ... ... ... | 18 | 18 |
| 29. A. వెంకటనరసయ్య సుబేదార్ గారు ... ... | 15 | |
| 30. M. చంద్రకాంతంగారు (అకోల) ... ... ... | 12 | 13 |
| 31. K. లక్ష్మీకాంతంగారు (పూనా) ... ... ... | 12 | 12 |
| 32. D. నరసయ్యగారు (భూసావల్) ... ... ... | 12 | 13 |
| 33. A. పోచయ్యగారు ... ... ... ... | 10 | 10 |
| 34. T. B. రామస్వామిగారు ... ... ... | 10 | 10 |
| 35. B. దామోధర్ గారు (అమ్రావతి) ... ... ... | 10 | |
| 36. G. చెన్నకేశవ్ సార్జెంటు మేజరుగారు ... ... | 10 | |
| 37. B. ఎతిరాజులు సార్జెంటు మేజరుగారు ... ... | 10 | |
| 38 S. శివరాజులు కంట్రాక్టరుగారు ... ... ... | 10 | |

| నామములు. | దానము. | వసూ… |
|---|---|---|
| 39. మున్ని రాంగారు (అమ్రావతి) ... ... ... | 10 | |
| 40. P. ముత్తయ్యగారు ... ,, ... ... | 10 | |
| 41. B. లక్ష్మీపతి ... ,, ... ... | 10 | |
| 42. D. రాజగోపాల్ ... ,, ... ... | 10 | |
| 43. E. వెంకటస్వామిగారు ... ... ... ... | 10 | |
| 44. B. వెంకట రామయ్యగారు ... ... ... | 10 | |
| 45. M. వెంకట రామశ్యగారు ... ... ... | 10 | |
| 46. తుల్సిరాంగారు (అమ్రావతి) ... ... ... | 10 | |
| 47. M. రాజన్నగారు ... ... ... ... | 10 | |
| 48. K. చంద్రయ్యగారు ... ... ... ... | 8 | |
| 49. A. లక్ష్మీనారాయణగారు (యావత్మాల్) ... ... | 6 | |
| 50. S. రామస్వామిగారు (అకోల) ... ... ... | 6 | |
| 51. T. చంద్రయ్యగారు (అకోల) ... ... ... | 6 | |
| 52. G. క్రిష్ణస్వామిగారు (గోలకొండ) ... ... | 5 | |
| 53. గౌరీశంకర వర్మగారు ... ... ... ... | 0/8 | 0/8 |

మొత్తము రూ॥ ... 3,635—8—

వసూలు రూ॥ ... 1,045—0—

ఈ సేవాసమితికి నెల నెలకు సహాయముచేసి వర్థిల్లునటుల తోడ్పడు చున్న మాపోషకాభిమానులు.

| నామములు. | రూ. | అ. | |
|---|---|---|---|
| 1. మ. రా. శ్రీ రాయబాల ముకుంద B. A. గారు (రిటయర్డ్ హైకోర్టు జడ్జి) | 10 | 0 | 0 |
| 2. ,, మాదరి ఆదయ్యగారు ... ... ... ... | 2 | 0 | 0 |
| 3. ,, B. T. క్రిష్ణయ్యగారు ... ... ... ... | 2 | 0 | 0 |
| 4. ,, గువ్వల చెన్నక్రిష్ణయ్యగారు (కంట్రాక్టరు) ... ... | 3 | 0 | 0 |
| 5. ,, నూకల రాజలింగంగారు ... ... ... ... | 1 | 8 | 0 |

| నామములు. | రూ. | అ. | పై. |
|---|---|---|---|
| 6. మ.రా.శ్రీ॥ పేకుమాలు రంగారావు, వకీలుగారు... ... ... | 1 | 0 | 0 |
| 7. ,, వల్లాటి శేషయ్యగారు (కంట్రాక్టరు) ... ... ... | 1 | 0 | 0 |
| 8. ,, H. S. శివరామయ్యగారు ... ... ... ... | 1 | 0 | 0 |
| 9. ,, B. K. నిత్యానందంగారు ... ... ... ... | 1 | 0 | 0 |
| 10. ,, దువ్వల ధర్మపురిగారు (కంట్రాక్టరు) ... ... ... | 1 | 0 | 0 |
| 11. ,, సంపతి శివరాజయ్యగారు (కంట్రాక్టరు) ... ... | 1 | 0 | 0 |
| 12. ,, E. వెంకటస్వామిగారు ... ... ... ... | 1 | 0 | 0 |
| 13. ,, ఆకుల లక్ష్మయ్యగారు ... ... ... ... | 1 | 0 | 0 |
| 14. ,, మోర రంగయ్యగారు ... ... ... ... | 1 | 0 | 0 |
| 15. ,, E. D. ఎతిరాజులుగారు ... ... ... ... | 1 | 0 | 0 |
| 16. ,, గోలకొండ దానయ్యగారు ... ... ... ... | 1 | 0 | 0 |
| 17. ,, B. ఎతిరాజులుగారు (సార్జెంటు మేజరు) ... ... | 1 | 0 | 0 |
| 18. ,, B. ఊశయ్యగారు ... ... ... ... | 1 | 0 | 0 |



| | | | |
|---|---|---|---|
| 19. మ.రా.శ్రీ॥ మానుమ్ సాహెబుగారు... ... ... ... | 1 | 0 | 0 |
| 20. ,, మాడపాటి హనుమంతరావు వకీలుగారు ... ... ... | 0 | 8 | 0 |
| 21. ,, M. రామయ్యగారు ... ... ... | 0 | 8 | 0 |
| 22. ,, గురుకుల మహేశరావుగారు ... ... ... | 0 | 8 | 0 |
| 23. ,, కనుకుల రామస్వామిగారు ... ... ... | 0 | 8 | 0 |
| 24. ,, చెలిమెల రాజయ్యగారు ... ... ... | 0 | 8 | 0 |
| 25. ,, బత్తుల రామయ్యగారు ... ... ... | 0 | 8 | 0 |
| 26. ,, A. S. మల్లయ్యగారు ... ... ... | 0 | 8 | 0 |
| 27. ,, A. పోచయ్యగారు ... ... ... | 0 | 8 | 0 |
| 28. ,, పండిత రాఘవేంద్రశర్మ వకీలుగారు ... ... ... | 0 | 4 | 0 |
| 29. ,, గిరుకల పరాంకుశంగారు (కంట్రాక్టరు) ... ... | 0 | 4 | 0 |
| 30. ,, సజ్జ దుర్గయ్యగారు (హెడ్ వాక్సినేటర్) ... ... | 0 | 4 | 0 |
| 31. ,, కంటము రాజన్నగారు ... ... ... | 0 | 4 | 0 |
| 32. ,, దేవి నరసింహులుగారు ... ... ... | 0 | 4 | 0 |
| 33. ,, నుక్క నరసింహులుగారు ... ... ... | 0 | 4 | 0 |
| 34. ,, కట్ట శంకరమ్మగారు ... ... ... | 0 | 4 | 0 |

| నామములు. | రూ. | అ. | పై. |
|---|---|---|---|
| 35. మ.రా.శ్రీ॥ పురం రంగయ్య శ్రేష్ఠిగారు ... ... ... | 0 | 4 | 0 |
| 36. ,, C. H. వెంకట రామదాసుగారు ... ... ... | 0 | 4 | 0 |
| 37. ,, కాయిపాల నారాయణస్వామిగారు ... ... ... | 0 | 4 | 0 |
| 38. ,, కుంచము వెంకట్రామయ్యగారు (కంట్రాక్టరు) ... ... | 0 | 4 | 0 |
| 39. ,, H. M. దేవగారు ... ... ... | 0 | 4 | 0 |



## చందా వివరములు.

| తేదులు. | చందాదారులసంఖ్య. | చందా మొత్తము. | వసూలు. | నిలువ బాపతు. |
|---|---|---|---|---|
| | | రు. అ. పై. | రు. అ. పై. | రు. అ. పై. |
| 1922 ఏప్రిల్ నుండి ఆగష్టు నెల వరకు | 21 | 110- 0- 0 | 10- 0-0 | 100- 0- 4 |
| ,, సెప్టెంబరు నెల ,, | 21 | 122- 0- 0 | ... | 122- 0- 0 |
| ,, ఆక్టోబరు నెల ,, | 43 | 159- 4- 0 | 6- 4-0 | 153- 0- 0 |
| ,, నవంబరు నెల ,, | 34 | 132-12- 0 | 42-12-0 | 90- 0- 0 |
| ,, డిశంబరు నెల ,, | 34 | 119- 4- 0 | 31- 0-0 | 88- 4- 0 |
| 1923 జనవరి నెల ,, | 38 | 125- 8- 0 | 30-12-0 | 94-12- 0 |
| ,, ఫిబ్రేవరి నెల ,, | 39 | 132- 4- 0 | 28- 8-0 | 103-12- 0 |
| మొత్తం ... | ... | 901- 0- 0 | 149-4-0 | 751-12- 0 |

(1922 ఏప్రిల్ నుండి—1923 ఫిబ్రేవరి వరకు.)

| వివరములు. | రూ. |
|---|---|
| 1. తెనుగు, ఇంగ్లీషు, ఉరుదు, హిందీ అపీలు నోటీసులలో వసతిగృహ "లితో" చిత్రపటము తీయించుటకు | 3 |
| 2. "బలిప్రతిపద" బాల బాలికా సమ్మేళనము గుఱించి ... ... | 8 |
| 3. ఇసామియ బజారు పాఠశాల స్థాపనయుత్సవము ... ... | 0 |
| 4. 1922 డిశంబరు నుండి ఫిబ్రవరి 1923 వరకు ఆదిమాంధ్ర పాఠశాలయుపాధ్యాయుని జీతము [చోప్పున] | 36 |
| 5. లింగంపల్లి బాలికాపాఠశాల పంతులమ్మగారికి సహాయము (నెలకు 5 రూ॥ | 15 |
| 6. నారాయణగూడెం పాఠశాలకు సహాయము ... ... | 5 |
| 7. గోపులబట్టి పాఠశాలకు సహాయము ... ... ... | 5 |
| 8. బొల్లారం పాఠశాలకు సహాయము ... ... ... | 5 |
| 9. ఏకాంతరామ్ బాలునకు విద్యార్థివేతనము (Scholarship) (1922 ఏప్రెలు నుండి ఫిబ్రవరి 1923 వరకు) ... ... ... | 33 |
| 10. నెల చందాలు వసూలుచేయు సమితిసేవకుని జీతము (1923 అక్టోబరు నుండి ఫిబ్రవరి 1923 వరకు) ... ... ... ... | 40 |
| 11. లింగంపల్లి, ఇసామియబజారు పాఠశాలల పిల్లలకొరకు ... (28, పలకలు 6 పెన్సిల్సు) ... ... ... | 6 |
| 12. ఇద్దరు న్యూస్కూలు పిల్లలకు ప్రతిశుక్రవారం "ధర్మశిక్ష" యొనర్చిన పిమ్మట చిరుతిండికొరకు (1922 డిశంబరునుండి ఫిబ్రేవరి 1923 వరకు) ... | 2 |
| 13. మునగాల మహారాజాగారి సుస్వాగత సందర్భమున పిల్లలకు—మిఠాయి మొదలగునవి ... ... ... | 5 |
| 14. భారతమాత జింక్‌బ్లాక్ ఇంగ్రేవింగ్ కొరకు ... ... ... | 5 |
| 15. సికింద్రాబాదు, బొల్లారం లోకల్సుకొరకు ... ... ... | 1 |
| 16. మదరాసు "శాసననిర్మాణ సభ" ప్రసిడెంటుగారికి, టెలిగ్రాము | 2 |
| 17. పోస్టు స్టాంపులు ... ... ... ... ... | 2 |
| 18. దరఖాస్తు స్టాంపులు ... ... ... ... ... | 0 |
| 19. రబ్బరు స్టాంపు (ముద్ర) ... ... ... ... | 3 |

| వివరములు. | రూ. | అ. | పై. |
|---|---|---|---|
| 20. టపాల్ పార్సల్సు ఖర్చులు ... ... ... ... | 3 | 8 | 0 |
| 21. టైపు రైటింగు కొరకు ... ... ... ... | 8 | 10 | 0 |
| 22. స్టేషనరి ... ... ... ... | 4 | 14 | 0 |
| 23. నిజాం దక్కన్ ప్రెస్ (ప్రింటింగ్ చార్జిలు) ... ... (మొత్తము బిల్లు రూ॥ 33-8-0) ... ... ... | 20 | 0 | 0 |
| 24. అలెగ్జాండ్రా ప్రెస్, (మొత్తము బిల్లు రూ॥ 28-8-0) ... | 20 | 0 | 0 |
| 25. నిజాం సిల్వర్ జూబ్లిప్రెస్ ... ... ... ... | ... | ... | ... |
| 26. ఎక్సల్సియల్ ప్రెస్ ... ... ... ... | ... | ... | ... |
| 27. యూనివర్సల్ ప్రెస్ ... ... ... ... | 2 | 8 | 0 |
| మొత్తము రూ॥ ... | 242 | 13 | 10 |



## చందా ధనము.

వసూలు కానున్న మొత్తము ... రూ. 751-12- 0.
వసూలైన మొత్తము ... ... 143- 4- 0.
ఖర్చు అయిన మొత్తము ... ... 242-13-10.
అప్పుచేసి ఖర్చుఅయిన మొత్తము ... 93- 9-10.

---

## కృతజ్ఞతా వందనములు.

గత సంవత్సరాది "ఆది హిందూసంఘ సంస్కార మహాజనసభ" జరుపుటకు కృపాదానములిచ్చి మాయుద్యమమునకుతోడ్పడిన పుణ్యాత్ములందరు మాకృతజ్ఞతకు పాత్రులై యున్నారు.

---

సేవాసమితి యుద్దేశ్యములను పూర్తిగావించుటకు, దానముల, వార్షికచందాల, నెలచందాలమూలముగా సహాయమొనరించుచున్న యుపకారు లందరికి మాధన్యవాదములు.

---

ముద్రణ సంబంధములో, లిఖిత సంబంధములో, యోగ్యమగు సలహాలనిచ్చి మమ్ము సన్మార్గమున నడుపుటకు తోడ్పడు సదయ హృదయులగు మహాశయులకు మా వందనములు.

---

"ఆదిహిందూ" దీనజనులకు బంధువై, సాంఘిక పునర్నిర్మాణము, పారిశ్రామికాభివృద్ధి మున్నగు దేశాభ్యు

తెనుగు పత్రికలను పని పడికజన సంబంధమగు కార్యములను మహాదుత్సాహముతో నెరవేర్పుచున్నందులకు మా కృతజ్ఞతాభివందనములు.

---

## హెచ్చరిక.

ఇదివరకు జరిగిన పని చాలా అల్పము. జరుగవలసిన పని విశేషము. ముఖ్యముగ నవయువకులు కార్యరంగములో ప్రవేశించి సంఘములోని దురాచారములు కూకటివేళ్లతో పెకలివేయుటకు ప్రయత్నించవలసి యున్నది. కొంత, స్త్రీ పురుషులలోనున్న దుర్నీతి వాడుకలను రూపుమాపవలసి యున్నది. పంచాయతీ కట్టుబాట్లు దృఢపరచవలసి యున్నది. ముఖ్యముగ బాల బాలికలకు విద్య గఱపించడములో మిక్కుటమైన పట్టుదల చూపించవలసి యున్నది. సంపాదనకొరకు, వ్యవసాయము, వ్యాపారము, చేతిపనులు, ఉద్యోగములందు ప్రవేశించి ధనము సంపాదించుకొనవలసి యున్నది. వృద్ధాభర్తృలను విరోధించి సదాచార సంపన్నతకొరకు సర్వవిధముల ఆతురత చూపించవలసి యున్నది.

## ప్రార్థన.

స్వజాతీయ బాంధవులారా!

మనకు ఎల్లప్పుడు సజ్జనులకు కృతజ్ఞులమై దైవభక్తి, రాజభక్తి, దేశభక్తిని గలిగి తనువుతో, మనస్సుతో, ధన-



లమై ఈశ్వర ప్రసాదితమైన యీ ఉద్యమము నాచరించు జన కర్తవ్యమును పూర్తిచేసి రాబోవు సంతానమునకు మార్గదర్శకు లగుదురుగాక యని మీ చరణములకు పూజించుచున్నాము.

---

## విన్నపము.

ఇప్పటికి "ఆది హిందూ జాతోద్ధారణ" యెట్టుల జరుపబడుచున్నది విశదపరచి యున్నాము. ఇట్టి కార్యములు నెరవేర్పవలెనన్న ఎల్లరి తోడ్పాటత్యావశ్యకమని మేము వేరుగ మనవిజేయ నక్కరలేదు. కాబట్టి నెవ్వరికి తోచిన సహాయమును రొక్కరూపమునగాని, లేక వస్తురూపమునగాని జేసి మమ్మీ యుద్యమమున ప్రోత్సాహపర్చ వేడుచున్నాము.

ఇట్లు విన్నవించు కార్యదర్శి,

మా. వెం. భాగ్యరెడ్డివర్మ,

జాతీయ సేవకుడు.

---

## వసతిగృహ భవన నిర్మాణ విజ్ఞాపనము.

శ్రద్ధయా దేయం, అశ్రద్ధయా దేయం
శ్రియా దేయం, హ్రియా దేయం
భియా దేయం, సంవిదా దేయం॥

(తైత్తరీయ, ఆరణ్యకే—ప్రపా-౭. అను-౧౧)

| ఖరీదుగా తీసుకోబడిన భూమి రు. 2,058. | భవన నిర్మాణమునకు రు. 1,400. |
|---|---|

మూలధనము రు. 4,000.

మొత్తము, 20 వేల రూపాయల దానము దాతలవల యాచించుచున్నారము. నిర్మాణము కాబోవు మందిరము "ఆదిహిందువు" లనబడు దీనబాలురకు నిమ్న లిఖితలాభ లొనర్చబడును.

(1) విద్యాభి రుచిలేని బాల బాలికలను చేర్చి ప్రాథమి విద్యగఱపి తదనంతరము దయా సరగు సర్కారువారి పా శాలలో ప్రవేశింపజేయుట.

(2) పగలంతయు పనిపాటలు చేసుకొను కార్మికుల రాత్రులలో విద్యగఱపించుట.

(3) అన్యప్రాంతములనుండి వచ్చు విద్యార్థులకు అనాథ బీదపిల్లలకు వసతులేర్పరుచుట.

(4) స్వజాతీయుల సేవకొరకు నవయువక స్వయంసేవ మండలి నేర్పరుచుట.

(5) సదాచార సంపన్నులగుటకొరకు, మత, నీతి, ప త్రత, ధార్మిక, ఆర్థిక శిక్షలు నొసగుట.

ఈపై నుదహరించిన మహోన్నతమైన మేళ్లకొరకై దాతల సహాయ మపేక్షించుచున్నారము.

ఎన్నో యుగములనుండి దిక్కుగానక నలిగి, తిన టకు అన్నము, కట్టుటకు బట్ట, నిలుచుటకు నీడలేక నల్లాడు చున్న హిందూదేశ ఆదిమ నివాసులగు 7 కోట్ల దీనజను



లిటు ధర్మదేవతలై నిలిచి, ఇట్టి పవిత్ర సదుద్యమములో నూతనోసగి, దీర్ఘ కాలమునుండి మీ పంచ కృపాదానము రకు నిరీక్షించు అనాథ పీడిత బాల బాలికలకు తగిన వసతు లేర్పరచబడినచో, వారిచ్చు భిక్షులవలన కొంత విద్య యును కొన్ని చేతిపనులు నేర్చుకొని, కడుపునిండ అన్నము, హమునకు చాలిన బట్ట సంపాదించి మానవులనుపించుకొను భాగ్యత ప్రసాదించుటకుగాను మీ శరణుజొచ్చి సవినయ ముగ వేడుచున్నారము.

విరాళ ధనము.

| | |
|---|---|
| వాగ్దానము చేయబడిన రూపాయల మొత్తము ... | 8,635-8-0. |
| వసూలైన రూపాయల మొత్తము ... | 1,045-0-0. |
| ఖర్చుచేసిన రూపాయల మొత్తము ... | 2,058-0-0. |
| అప్పుగైకొని ఖర్చుచేసిన రూపాయల మొత్తము | 1,013-0-0. |

లెక్కల విమర్శకుల రిపోర్టు.

మేము లెక్కలు చూచినాము సరిగానున్నవి.

| | |
|---|---|
| ఇదివరకు ప్రతిజ్ఞ గావించబడిన | రు. 4,387- 8-0. |
| వసూలైనవి ... ... ... | 1,194- 4-0. |
| ఖర్చు అయినవి ... ... | 2,300-13-10. |
| అప్పుగా తీసుకోబడినవి ... | 1,106- 9-10. |

1. మా॥ హనుమంతరావు.

2. వ॥ నరసింహారావు.

కార్యనిర్వాహక సభ్యులు.

1. మ.రా.శ్రీ॥ రాయబాలముకుంద, బి.ఏ. గారు, (రిటైర్డ్ హైకోర్టు జడ్జి), అధ్యక్షులు.
2. ,, బి. టి. క్రిష్ణయ్యగారు, (అసిస్టెంటు సూపరింటెండెంట్ బందోబస్తు), ఉపాధ్యక్షులు.
3. ,, సేట్ లాల్జి మేఘజిగారు, కోశాధ్యక్షులు.
4. ,, మా. వెం. భాగ్యరెడ్డి వర్మగారు, కార్యదర్శి.
5. ,, దు. చెన్నక్రిష్ణయ్య కంట్రాక్టరుగారు, సహాయ కార్యదర్శి.

## పాలక సభ్యులు.

మ.రా.శ్రీ. మాదరి ఆదయ్యగారు, సూపర్వైజరు(P.W.D.)
,, గోకులపాటి నాగేశమయ్యగారు, సుబేదారు.
,, వల్లాటి శేషయ్యగారు, కంట్రాక్టరు.
,, సంపతి శివరాజయ్యగారు, ,,
,, పజ్జ దుర్గయ్యగారు, హెడ్ వాక్సినేటర్,
,, చెలిమెల, రాజయ్యగారు.
,, హకీం గజపతి రంగారావుగారు, ఉపాధ్యాయులు
,, ప్రతాప్ లక్ష్మీనారాయణగారు, బి.ఏ., విద్యార్థి.

సభా సమస్త కార్య నిర్వాహక సందర్భమున
గు సలహాలనిచ్చి మమ్ముచితమార్గమున నడు
టకు నొక కమిటీని (Advisery Board) ఏర్పాటు
సియున్నాము.

ఇందులో ఈక్రింది మహాశయులు గలరు.

మ.రా.శ్రీ॥ న్యాయమూర్తి కేశవరావుగారు.
,, ఎస్. అరవముదు అయ్యంగారు, బి.ఏ., ఎల్.ఎల్.బి. గారు.
,, రామచంద్ర వామననాయక జాగీర్‌దారుగారు.
,, రాయ విశ్వేశ్వర్‌నాథ్ గారు, బి.ఏ., ఎల్.ఎల్.బి.
,, ఎన్. జి. విలెంకరుగారు ఎమ్.ఏ., ఎల్.ఎల్.బి.
,, మా॥ హనుమంతరావుగారు, వకీలు.
,, ఎడ్లజి ధన్జిబాయిగారు.
,, మౌల్వీ హాఫిజ్ అబ్దుల్ అలి గారు, వకీలు.
,, పండిత రాఘవేంద్రశర్మగారు, వకీలు.
,, డాక్టరు మల్లన్నగారు.
,, సేట్ పి. గణేశమల్ సింగివిగారు.
,, పండిత జానకిరామయ్యగారు.
,, వడ్లకొండ నరశింహారావుగారు.
,, పండిత కాశీప్రసాదుగారు.
,, రెవరెండు ఏ. ఎల్. ప్లోమెర్ గారు.

---

ఆది (సనాతన) హిందూసాంఘిక సేవాసమితి
కార్యదర్శి గారికి :—

(దక్షిణ) హైదారాబాదు.........19

అయ్యా,

అనేక వేల యేండ్లనుండి అణగబడి దిక్కుగానక పలు కష్టములకు లోనై ఆత్మగౌరవము గోల్పోయి కుములుచున్న "ఆది హిందువులగు" పీడిత జనుల యభివృద్ధికొరకు పాటుబడు సదుద్దేశముతో స్థాపింపబడియున్న మీ సమితిలో నేను.................................గా చేరదలచి రు..................చెల్లించుచు నా పేరును మీ సభాసదుల పట్టికలో చేర్చుకొన కోరుచున్నాడను.

విధేయుడు.........................

పై విలాసము.........................

.........................

.........................

విశేషములు.........................

—:o:—

1. ౧౮ సం॥ పై బడిన ప్రతివారును సమితిలో మెంబరుగా చేరుటకు అర్హులు.

2. మొత్తము రూ 1000 లు, లేక నెల ఒక్కంటికి రూ 10 లు, అంతకు మించిన ద్రవ్యము లిచ్చినవారు ప్రధాన పోషకులుగా నెన్నబడుదురు.

3. రూ 500 లు, లేక నెలకు రూ 5 లు, అంతకు మించిన ద్రవ్యము లిచ్చినవారు పోషకులుగా నెన్నబడుదురు.

4. రూ 200 లు, లేక నెలకు రూ 2 లు, అంతకు మించిన ద్రవ్యము లిచ్చినవారు సభాసదులుగా నెన్నబడుదురు.

5. రూ 100 లు, లేక నెలకు రూ 1 లు, అంతకు మించిన ద్రవ్యము నిచ్చువారు సాధారణ సభాసదులుగా నెన్నబడుదురు.

6. రూ 50 లు, లేక నెలకు 8 అణాలు అంతకు మించిన ద్రవ్యము నిచ్చువారు సహాయకులుగా నెన్నబడుదురు.

7. రూ 25 లు, లేక నెలకు 4 అణాలు అంతకు మించిన ద్రవ్యము నిచ్చువారు సాధారణ సహాయకులుగా నెన్నబడుదురు.

## ఉద్దేశ్యములు:-

—:o:—

1. హిందూ దేశమునందలి ఏడు కోట్ల ఆదిహిందువుల యందు పరస్పర సహానుభూతి కలిగించి, అన్యజాతీయులతో నొసంగబడి వారుకలోమన్న నీచనామములు నిషేధించి "ఆది హిందూ" (ANCIENT HINDUS) నామముతో ప్రకటింపజేసి, ఆయా ప్రాంతముల భాషలననుసరించి (ఇదివరకే మద్రాసు గవర్నమెంటు వారివలన అంగీకరింపబడిన ఆదిద్రావిడ, ఆదిమాంధ్ర నామములవలె) ఆయ రాష్ట్రీయులచే దీర్మానింప జేయుటకు ప్రోత్సాహపరచుట.

2. ఆది హిందువుల సాంఘిక దురాచారములను తొలగించి సదాచార సంపన్నులగుటకు, మత, నీతి, పవిత్రత సేవ, ఆర్థిక, విద్యావిషయమై ఋజువైన మార్గములనుసరించి జన్మ స్వాతంత్ర్యముల కొరకు నిరంతరము పాటుబడుటకు ఎచ్చరిక జేయుట.

8. ఆది హిందువుల పూర్వ చరిత్రములను శోధించి, "ఆదిహిందూ ఐతిహాసిక సాహిత్య ప్రచారక గ్రంథమాల" యను పేర గ్రంథ కరపత్రముల మూలముగ వెల్లడించుట ప్రత్యేక వార్తా పత్రికలు స్థాపింప జేయుట.

[illegible] ఆదిమ [illegible] ఆది హిందూ [illegible] సంఘములను, పాఠశాలలను, వాచనాలయములను, [illegible] మందిరములను, బాలభట సంఘములను స్థాపించుట ఉన్నవానికి సహాయము చేయుట, ఉపన్యాససభలను సమావేశపరచుట మున్నగు కార్యముల వలన పై యుద్దేశముల నెరవేర్చుటకు ప్రయత్నించుట.

5. అన్ని తెగల ప్రజలపరస్పర సహాయము సంపాదించి సంఘమునందు గౌరవము, గొప్పదనమునకు ప్రయత్నించుట

సమాప్తం.

శ్రీ రాంజీ ప్రెస్, బందరు—1923.